తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
03 మే 2026
Follow :



# ఈ కల్లు.. స్వచ్ఛతకు పుట్టినిల్లు



**నారాయణపేట జిల్లా బ్యూరో మే 1 (జనంసాక్షి) :**

నారాయణపేట మండలంలోని అంత్వర్ గ్రామం స్వచ్ఛమైన ఈత కల్లుకు కేరాఫ్‌గా మారింది. ఎక్సైజ్ వారి సహకారంతో చుట్టుపక్క గ్రామాల వారికి కల్లును అందిస్తున్నట్టు బాలరాజ్ గౌడ్ తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈత వనములు పెంచి గౌడ సంఘాలను అభివృద్ధి చేయడం లక్ష్యంతో గౌడ కులస్తులకు వారి సొంత స్థలంలో ఈత మొక్కల పెంపకానికి చర్యలు చేపట్టారు. ఈరోజు ఆ మొక్కలు వనంగా మారి తమకు ఉపాధిగా మారిందని బాలరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తన సొంత పొలంలో వెయ్యి ఈత మొక్కలు నాటి పరిసర గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన ఈత కల్లు అందిస్తున్నారు. ఎక్సైజ్ సిబ్బంది ఆధ్వర్యంలో గత మూడు నాలుగు సంవత్సరాల కిందట గౌడ కులస్తులకు ఈత మొక్కలు అందించగా.. ఇది ఉపాధి కల్పించినట్లు అయ్యిందని గౌడ కులస్తులు సంతోషం వెలిబుచ్చారు. ఈత మొక్కలకు ఉపాధి పథకం ద్వారా ఒక మొక్కకు ఐదు రూపాయలు చొప్పున అందించినందుకు ఈ వెయ్యి మొక్కలు బతికించుకున్నామని, దీంతో మాకు ఉపాధి ఏర్పడిందని అన్నారు. ఏ ప్రభుత్వమైనా గౌడ కులస్తులకు మరిన్ని ఈత మొక్కలు అందించి ఉపాధి పెంచేందుకు ఊతమివ్వాలని కోరారు.

**అంత్వర్ గ్రామంలో లొట్టలేస్తున్న కల్లు ప్రియులు**

**గత ప్రభుత్వ ప్రోత్సాహంతో మెరుగైన ఉపాధి**




## ముందస్తు.. అంతంతే

**బల్దియాల్లో 'ఎర్లీబర్డ్'కు స్పందన కరువు**

### రూ.30.56 కోట్లకు రూ.4.25 కోట్లు మాత్రమే వసూలు




**మెదక్ మున్సిపాలిటీ, మే 02 (జనంసాక్షి)**

పేరుకుపోయిన బకాయిలు మున్సిపాలిటీల్లో ముందస్తు ఆస్తి పన్ను వసూలును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎర్లీబర్డ్ పథకాన్ని అమలు చేసింది. ఏప్రిల్ 1 నుంచి 30వ వరకు ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించిన వారికి 5 శాతం రాయితీ ప్రకటించింది. అయితే పట్టణవాసుల నుంచి స్పందన కరువైంది. కేవలం 14 శాతం మాత్రమే వసూలైంది. మెదక్ జోన్ జిల్లాలో మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట నాలుగు బల్దియాలు ఉండగా, వాటి పరిధిలో 2026–27 సంవత్సరానికి గానూ రూ.30.56 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉం ది. కాగా ఎర్లీబర్డ్ పథకం ద్వారా చెల్లించిన వారికి పన్ను మొత్తంలో 5 శాతం రాయితీ ఇస్తామని అధికా రులు విస్తృత ప్రచారం నిర్వహించారు. అయినా నెల రోజుల్లో కేవలం రూ.4.25 కోట్లు మాత్రమే వసూ లైంది. ఇంకా రూ.26.31 కోట్లు వసూలు కావాల్సి ఉంది. కాగా ముందస్తుగా చెల్లించిన వారికి రాయితీ సుమారు రూ.18 లక్షల పైచిలుకు వర్తించింది.

**ప్రాపర్టీ టాక్స్ రూ. కోట్లలో పాత బకాయిలు**

2026–27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని మున్సి పాలిటీ మెదక్ లో పాత బకాయిలు రూ.12 కోట్ల వరకు ఉన్నాయని, వాటిలో కలెక్టరేట్, ఎస్పీ కార్యాల యం, ఆర్డీఓ, తహసీల్దార్, డీఎ ఫ్లై, ఆర్అండ్, ఇరిగేషన్, బీఎ స్ఎన్ఎల్ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లోనే రూ. 10.50 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 13,219 ఇళ్లు, షాపులు ఉన్నాయి. ఎర్లీబర్డ్ పథకానికి 2,927 మంది ముందుకొచ్చి రూ.1.61 కోట్లు ముందస్తుగా పన్నులు చెల్లించారు. మొత్తం గా నెలరోజుల వ్యవధిలో ఎర్లీబర్డ్ పథకం ద్వారా 14 శాతం మాత్రమే వసూలైంది.

జిల్లాలో ఇలా..

మున్సిపాలిటీ బకాయిలు రూ.లో)

వసూలు (రూ.లో)

19.20 కోట్లు

1.61 కోట్లు

బకాయిలు ఉన్నట్లు సమాచారం. మిగితా మూడు బల్దియాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నట్లు తెలిసింది.

## మాదక ద్రవ్యాలకు అలవాటు పడకూడదు

### సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి : అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి



**సంగారెడ్డి, మే 02(జనం సాక్షి)** యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడి జీవితాలను అందాకారంలోకి నెట్టొదని అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి యువతకు సూచించారు. శనివారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక, 99 – రోజుల కార్యాచరణలో భాగంగా సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జిల్లా పోలీసు, ఈగల్ ఫోర్స్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్, చైల్డ్ వెల్ఫేర్ ఎక్సైజ్ శాఖల సమన్వయంతో మహిళల భద్రత, బాలల రక్షణ, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ...చిన్నతనం నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. జిల్లాలో మహిళల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ బృందాలు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. విద్యాసంస్థలు, పని ప్రదేశాలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా హెల్ప్‌లైన్ నంబర్లు 100, 112, 1930, 1098 లేదా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656772 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు మొదటి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని, వెంటనే 1930కు కాల్ చేయడం లేదా ఎన్ సి ఆర్ పి పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు సంభందించిన సమాచారం ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా జిల్లా ఎస్–న్యాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. యువత అనవసర అలవాట్లకు దూరంగా ఉండి, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ అధికారి లలిత కుమారి, కళాశాల ప్రిన్సిపల్ డా.ప్రకాష్ రావ్, సూపరిండెంట్ అనిల్ కుమార్, ఈగల్ ఫోర్స్ డిఎస్పీ పుష్పం కుమార్, సిఎస్బి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, చైల్డ్‌లైన్ ప్రతినిధి రత్నం, ఇన్స్పెక్టర్లు నాగేశ్వర్ రావు, భరోసా సిబ్బంది పాల్గొని మహిళల భద్రత, బాలల రక్షణపై అవగాహన కల్పించారు.

## మాధవస్వామినగర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి



**పెంట్లవెల్లి,మండలం, (జనంసాక్షి):** పెంట్లవెల్లి మండలంలోని మాధవ స్వామి నగర్ లోమొక్కజొన్నకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి గారు, గ్రామ సర్పంచ్ కంటే వెంకటస్వామిపెంట్లవెల్లి మండలం మాధవస్వామినగర్ గ్రామంలో, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి గారు ప్రారంభించారుమా గ్రామ రైతులకు వీలుగా ఇక్కడే కొనుగోలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది.అందుకు మంత్రి గారికి, సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. రైతులంతా ఈ సదావకాశాన్ని, వినియోగించుకోవాలని సర్పంచ్ ఈ సందర్భంగా రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని మాజీ సర్పంచ్ సువర్ణ రామన్ గౌడ్ తాండ గోపి నాయక్ సర్పంచ్ మాధవస్వామి నగర్ కొందూరు గ్రామం సర్పంచ్ కేతువురి ధర్మతేజ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపాల్‌పేటలో ఘనంగా పోషణ్ పక్వాడా వారోత్సవాలు



**రేవల్లి, మే 02 (జనంసాక్షి) :** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా వారోత్సవాలు శనివారం గ్రామ సర్పంచ్ కర్రోళ్ల స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు అంగన్వాడి పోషణ్ పక్వాడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి 1000 రోజులు పిల్లల ఎదుగుదలకు చాలా కీలకం. అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిన్నారులకు బరువు, ఎత్తు పరీక్షలు నిర్వహించి పోషకాహార లోపం ఉన్న వారిని గుర్తించారు. రక్తహీనత నివారణపై అవగాహన కల్పిస్తూ కిశోర బాలికలకు ఐఎఫ్ఏ మాత్రలు పంపిణీ చేశారు. ఆకుకూరలు తింటాం – ఆరోగ్యంగా ఉంటాం అంటూ చిన్నారులతో పోషణ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్థానిక మహిళా సంఘాల సభ్యులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణ స్వామి జాతర ఉత్సవాలు



**నారాయణపేట మే 2 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుప్రసిద్ధ చెందిన శ్రీ సత్యనారాయణస్వామి జాతర ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి.స్వామి వారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులచే సత్యనారాయణ వ్రతం జరిపించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు,అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తిన నిర్వహించారు. స్వామి వారి ఉత్సవాల్లో అశేష భక్తులు పాల్గొని పూజలు నిర్వహించి తరించారు. స్వామివారికి కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నారాయణపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,కౌన్సిలర్ కల్పన,బిజెపి నాయకులు ఉమాకాంత్,కుమార్,మహేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వార్డు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

- కల్వకుర్తి మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ షేక్ ఏజాస్
- రాఘవేంద్ర కాలనీలో భగీరథ పైప్ లైన్ పనుల పరిశీలన

**కల్వకుర్తిరూరల్, మే 2, (జనంసాక్షి) :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు వార్డు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని కౌన్సిలర్ షేక్ ఏజాస్ పేర్కొన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు రాఘవేంద్ర కాలనీలో జరుగుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను శనివారం మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఏజాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులతో పాటు సంబంధిత గుత్తేదారుకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఏజాస్ వెంట రాఘవేంద్ర కాలనీవాసులు ఉన్నారు.

## పేటలో డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ



**నారాయణపేట మే 2 (జనంసాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, నారాయణపేట జిల్లాలో శనివారం డ్రగ్ అవేర్‌నెస్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆర్డీఓ కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ ర్యాలీ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి, యువత, విద్యార్థులు సాధారణ ప్రజల్లో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్ కు దూరంగా ఉండండి అనే సందేశంతో పాల్గొన్నవారు ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్ , క్షేత్రస్థాయి అధికారి సాయి, డీడబ్ల్యుఓ విభాగంలోని అన్ని విభాగాల సిబ్బంది, వైద్య శాఖకు చెందిన ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. మాదకద్రవ్యాల నివారణ, ముందస్తు గుర్తింపు,కౌన్సెలింగ్ సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో డ్రగ్ వ్యసనంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## పశువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ వినీత్




**నారాయణపేట మే 2 (జనంసాక్షి):** పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి నారాయణపేట జిల్లా పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో 6 చెక్ పోస్టులు, 1అంతర్ జిల్లా చెక్ పోస్ట్ మొత్తం 7 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 24ఇ7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో పని చేస్తారని, పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు భద్రత చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఇప్పటికే జలాల్పూర్ చెక్పోస్ట్, కాన్ కుర్తి చెక్ పోస్ట్,చేగుంట చెక్పోస్ట్, కృష్ణ బ్రిడ్జ్ చెక్ పోస్ట్, ఉజ్జెల్లి చెక్పోస్ట్, సమస్త పూర్ చెక్పోస్ట్, లాల్కోట చెక్పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధన లను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగాఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయం లోనూ నియమ, నిబంధన లను క్షుణ్ణంగా పరిశీలించా లని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నా యనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమ వుతున్న నేపథ్యంలో సామా జిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వే షాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పండుగలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో తమ పండుగలను జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

## కస్తూర్బా ఆణిముత్యాలు..!

- పది ఫలితాల్లో విద్యార్థుల విజయకేతనం
- వందశాతం ఉత్తీర్ణత సాధించిన కేజీబీవీ పాఠశాల
- నలుగురు విద్యార్థినులకు 550 పైన మార్కులు
- విద్యార్థినులను అభినందించిన ప్రత్యేక అధికారి







**మునిపల్లి , మే 02(జనంసాక్షి):** పేద, బడి మానేసిన బాలికలకు ఉత్తమ విద్య అందించే దుకు ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించారు. ఇటీ వల ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని తాటిపల్లి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. చదువుకోవాలన్న తపన ఉండాలే గానీ ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్యాన్ని చేరు కోవడం కష్టం కాదని వారు నిరూపిస్తున్నారు. పేద , మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు జీవితంలో ఇక చదువుకోలేమనుకున్న స్థితి నుంచి పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధిస్తున్నారు. కార్పొరేట్ పాఠశాల విద్యార్థులకు ఏ మాత్రం తీసిపోమనే ఈ విధంగా మార్కులు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కళ్లల్లో ఆనందభాష్పాలు నింపడమే కాకుండా తమ భవితకు చక్కటి పునాదు లు వేసుకుంటున్నారు తాటిపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినులు.

**సమష్టి కృషితోనే.. కేజీబీవీ ప్రత్యేకాధికారిణి కవిత......**

ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యా సంవత్సరం నుంచి ప్రణాళికలు రూపొందించాం. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది ఎలాగైనా వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యాలయం లోని ఉపాధ్యాయుల సమష్టి కృషితో ముందుకు సాగాం. నిర్దేశించు కున్న లక్ష్యం కోసం ప్రత్యేక తరగతులు చేపట్టారు. 44 మంది బాలికలు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఇందులో మా కృషితో పాటు బాలికల కృషి బాగుంది. మేం బోధించే పాఠాలను ఎప్పటికప్పుడు చదువుతూ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.4 గురు విద్యార్థులు 550 పైచిలుకుల మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఇంటర్మీడియట్ లో కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించాం.

**34 మంది విద్యార్థినులకు 500 వందల పైన మార్కులు.....**

మునిపల్లి మండలంలోని తాటిపల్లి కస్తూర్బా పాఠశాల విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 600 మార్కులకు గాను 34 మంది విద్యార్థులు 500 పైచిలుకుల మార్కులు సాధించారు.మునిపల్లి మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన వర్షిత 558 , కోహిర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన సవిత 556,కోహిర్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన మల్లేశ్వరి 554, మునిపల్లి మండలం పెద్దలోని గ్రామానికి చెందిన మైత్రి 551 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. పాఠశాలలో 44 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా నలుగురు విద్యార్థినులకు 550 పైన మార్కులు రాగా 34 మంది విద్యార్థినులకు 500 నుండి 550 మార్కులు వచ్చాయి 6 మంది విద్యార్థినులకు 450 నుండి 500 మార్కులు సాధించారు. గత సంవత్సరంలో కూడా తాటిపల్లి కస్తూర్బా విద్యార్థినిలు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

# సంతలో టాక్సీ అక్రమ వసూళ్లు !



- గుతేదారుల దౌర్జన్యం
- మహిళలపై అసభ్యకర పదజాలం

పెబ్బేరు మే 2 (జనంసాక్షి) : పెబ్బేరు మున్సిపల్ పరిధిలో ప్రతి శనివారం నిర్వహించే సంతలో పశువులు, గొర్రెలు వినియోగదారులతో గుతేదారులు టాక్సీ రూపంలో నగదును అక్రమంగా వసూళ్లు చేస్తూంటారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలను ఇబ్బందులకు గురిచేయడంతో పాటు సంతలో వ్యాపారం చేసేందుకు వచ్చే చిన్న వ్యాపారులు, రైతుల నుంచి నిర్ణయిం చిన రుసుముకంటే ఎక్కువగా డబ్బులు వసూలు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తు న్నారు. అదేవిధంగా సంతకు వచ్చిన మహిళ లను గౌరవించకుండా ఈ అక్రమ వసూళ్ల ను ప్రశ్నించిన మహిళలపై గుతేదారులు అసభ్య పదజాలంతో దూషిస్తూ, మాటలతో బెదిరిస్తున్నారని వాపోతున్నారు. అసలే ఈ సంతకు ప్రభుత్వం పరంగా టెండర్ లేక పోవడంతో మున్సిపాలిటీ అధికారులు కానీ, పాలకవర్గం సంతపై పట్టించుకోకపోవడంతో గుతేదారులు ఆడిందట పాడింది పాటగా వ్యవహరిస్తున్నారు. సొంత స్థలం వివాదం నెలకొనడంతో కోర్టు పరిధిలో ఉండడం వల్ల అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసు కోవడం లేదు. అయినాప్పటికీ వారం వారం వసూలైన నగదును జమ చేస్తున్నట్లు చెబు తున్నప్పటికీ కొంత అయోమయం నెలకొం దని విమర్శలు వినిపిస్తున్నాయి. చివరకు మౌనమే అంగీకారం ఉన్నట్లుగా వ్యవహారం వారంవారం కనిపిస్తుంది. సంబంధిత అధి కారులు, మున్సిపాలిటీ పాలకవర్గం తక్షణ చర్యలు తీసుకుని, గుతేదారులపై కఠిన చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## సీనియర్ జర్నలిస్టు మధు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన సింగిరెడ్డి శ్రీవాసంతి



వనపర్తి రూరల్, మే 02, (జనంసాక్షి) : సీనియర్ జర్నలిస్ట్ మధు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి శ్రీవాసంతి వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్న లిస్ట్ మధుగౌడ్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సింగిరెడ్డి వాసంతి శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, సీనియర్ నాయకులు అడ్వకేట్ శివన్న, చిట్యాల రాము, సర్పంచ్ తిరుపతయ్య, మండల్ సోషల్ మీడియా అధ్యక్షులు మనీష్, గ్రామ అధ్యక్షుడు వెంకటేష్, గుజ్జుల కవిత విష్ణు, అమృత్ రావ్, స్థానిక నాయకులు, బంధు మిత్రులు, గ్రామస్థులు, సభ్యులు, స్థానికులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు : ఎసై నవిద్

కృష్ణ, మే 2 (జనంసాక్షి): పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి కృష్ణ మండలం పరిధిలోని, రాష్ట్రాల సరిహద్దులో చెక్ పోస్టులు, మొత్తం 02 చెక్ పోస్ట్ లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాలు మేరకు ఏర్పాటు చేశామని కృష్ణ ఎస్సై నవిద్ తెలిపారు. ఈ సందర్భం గా ఎసై మాట్లాడుతూ 24x7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా , రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో పని చేస్తారని, పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు భద్రత చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు 02 అవి: చేగుంట చెక్ పోస్ట్ , గుడేబల్లూర్ శివారులోని కృష్ణ బ్రిడ్జ్ చెక్ పోస్ట్, చెక్పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు.
ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిం దని తెలిపారు.
పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశిం చారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విష యాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో




సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పండుగ లను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా ప్రశాంతంగా, మత సామరస్యంతో తమ పండు గలను జరుపుకోవాలని ఎసై నవిద్ కోరారు.

# కంకర రోడ్డుతో గ్రామస్తులకు ఇబ్బందులు

- రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ధర్నా
- బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయింపు



వనపర్తి/పాన్ గల్ మే 2 (జనంసాక్షి) : అసంపూర్తి రోడ్డు పనులలో వెంటనే పూర్తి చేయాలని కోరుతూ పానుగల్ మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ సంఘనమోని అన్వేష్ మాట్లాడుతూ కేతేపల్లి గ్రామంలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుపై కంకర వేసి డస్ట్ వేయడం జరిగిందని సిసి రోడ్డు వేయకుండా నెల తరబడి పనులు చేపట్టడం లేదని దీంతో ప్రతినిత్యము దుమ్ము ధూళితో గ్రామస్తులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు కాంట్రాక్టర్కు అనేక పర్యాయలు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరినప్పటికీ స్పందించడం లేదని అన్నారు. వెంటనే అసంపూర్తి రోడ్డు పనులను పూర్తి చేసేలా హామీ వచ్చేవరకు రోడ్డుపై బైఠాయింపు కొనసాగుతుందని అన్నారు. రాస్తారోకో దగ్గరికి పానుగల్ ఎస్సై కురుమయ్య చేరుకొని నాయకులతో,గ్రామస్తులతో మాట్లాడారు.సంబంధిత శాఖ అధికారులతో ఫోన్లో సమస్య గురించి వివరించగా త్వరలోనే రోడ్డు పనులను చేపడతామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూతగాళ్ల రమేష్,బిజెపి జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు ప్రవీణ్,మండల అధ్యక్షులు శివరాం, కౌన్సిల్ మెంబర్ రామకృష్ణ, BRS పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, రామకృష్ణ అశోక్ నాయుడు,అశోక్ రెడ్డి,గంగన్న,ఆంజనేయులు పాల్గొన్నారు.



# బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్న డీకే అరుణ



ఎర్రవల్లి, మే 2 (జనంసాక్షి): నడిగడ్డ భక్తుల ఇలవేల్పు బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని శనివారం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ ఓ పురందరు కుమార్ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాత్రి 11 గంటలకు గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ వాజీద్

- అరుదుగా దొరికే బి నెగటివ్ 32వ సారి రక్తదానం
- యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు



నాగర్‌కర్నూల్, మే 2 (జనం సాక్షి): డెలివరీ కోసం వెళ్లిన గర్భిణీకి రక్తదానం చేసి ప్రాణా లకు ఊపిరిపోశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్య క్షులు కాగితాల మధు తెలి పారు. వివరాలోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన మానస డెలివరీ కోసం శ్రీ వీణా హాస్పటల్ లో వెళ్లగా డేలీవరి చేయాలంటే వెంటనే అరుదుగా దొరికే బి. నెగటివ్ బ్లడ్ కావాలని డాక్టర్స్ నిర్ధాంచడంతో బ్లడ్ బ్యాంకు లో ఎక్కడ లేకపోవడంతో డెలివరీ ఆపద సమయాన యువకులు గోపాల్ పేట మండలం యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ వాజీద్ కి సమా చారం ఇవ్వడంతో వెంటనే మానవత్వంతో స్పందించి రక్తదానం చేసి తల్లిబిడ్డల ప్రాణాల్ని కాపాడటం జరిగింది. మానవత్వంతో స్పందించి ఆరుదగుగా దొరికే బి నెగటివ్ 32 వ సారి రక్తదానం చేసిన వాజీద్ కు యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు అలాగే కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఫౌండర్ కాగితాల మధు మాట్లాడుతూ ఆరోగ్యావంతమైన యువతీ, యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ గోపాలపేట మండలం అధ్యక్షులు వాజీద్, నాగర్ కర్నూల్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ మహేందర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డబ్బులు ఇవ్వలేదని వ్యక్తి పై దాడి



రేవల్లి, మే 02 (జనంసాక్షి) : తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని వ్యక్తిపై దాడి చేసిన ఘటన రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామం లో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రజిత తెలిపిన వివరాల మేరకు తల్పనూర్ గ్రామానికి చెందిన మాదరమోని వినయ్ కుమార్ తండ్రి గోవర్ధన్ మే 01న సాయంత్రం కటిం గ్ షాపుకు వెళ్లి వస్తుండగా 08.30 గంటల సమయంలో, తేప్ప మహేష్ తండ్రి రాజేష్ అనే వ్యక్తి డబ్బులు ఇవ్వాలని మార్గం మధ్య లో వినయ్‌ని అడ్డుకొని తనపై కర్రతో దాడిచేసి, ఇంటి మీదికి దాడికి పాల్పడదం జరిగింది. బాధితుడు వినయ్ కు తలపై, చెవి దగ్గర, మెడపై తీవ్రమైన గాయ్యాలయ్యాయి. బాధితుడు వినయ్ ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.

## ఈతకు వెళ్లి యువకుడి మృతి

రేవల్లి, మే 02 (జనంసాక్షి) : గోపాల్ పేట మండలంలోని తాడిపర్తి గ్రామ శివారులో శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు బావిలో పడి చుక్క మైబూస్ తండ్రి చిన్న మశన్న (29), అనే యువకుడు మృతి చెందాడు. ఈత కోసం బావిలోకి దూకిన మైబూస్, మద్యం మత్తులో ఉండటంతో నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు గాలించి మృతదేహాన్ని వెలికితీశారు.

## సంస్థాగత వ్యవస్థను ప్రక్షాళన చేసినందుకు అధిష్టానం నిర్ణయం

**- ఉన్నత స్థాయి వారికి గ్రామస్థాయిలోనే నిర్ణయ అభిప్రాయాలకు కేంద్ర బిందువు**
**- వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి**



**వనపర్తి బ్యూరో మే 2 (జనంసాక్షి) :** భవిష్యత్తులో ఏ ఒక్కరికైనా పార్టీ పదవులు కట్టబెట్టే ప్రయత్నాలల్లో గ్రామ స్థాయిలో గ్రామ కమిటీ అధ్యక్షుని అభిప్రాయాన్ని నిర్ణయం మేరకే పదవులు దక్కుతాయని వనపర్తి డిసిసి చీఫ్ శివ సేన రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి సమావేశానికి పార్లమెంట్ ఇన్చార్జి సిద్దేశ్వర్, అసెంబ్లీ ఇన్చార్జ్ శత్రువు బుజ్జిల తో పాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శివసేన రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు రాష్ట్ర అధిష్టానం కృషి చేస్తుందన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం హార్నిశలు శ్రమించే నాయకుని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క కార్యకర్త నిబద్ధతగా పనిచేయాలని అన్నారు. రానున్న రోజుల్లో మండల అధ్యక్షుడు పెద్దదిక్కుగా ఉండబోతున్నారన్నారు. పార్టీ సంస్థాగత , గ్రామ, మండల, బూతు స్థాయిలో ఉండే పదవులు కీలకంగా మారబోతున్నాయన్నారు. అందుకు ప్రతిఒక్కరూ సమర్థవంత నాయకులను ప్రతిపాదించుకొని ప్రజలకు సేవలు చేయించుకోవాలన్నారూ. సర్ అనే కార్యక్రమాన్ని బిజెపి పావుగా వాడుకుని కుట్రలు చేస్తుందన్నారు. కట్టర్ కాంగ్రెస్ కార్యకర్తల ఓటు హక్కు ను తొలగించే ప్రయత్నం చేస్తుందని, అందుకోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతగా పనిచేసే.. బిజెపి పార్టీ చేస్తున్న ఎత్తుగడలను తిప్పుకొట్టాలని సూచించారు. అనంతరం బిఎల్ఎకి సంబంధించిన ప్రక్రియ దస్త్రాలను పార్లమెంటు, అసెంబ్లీ ఇన్చార్జిలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ నంది మల్ల యాదయ్య, మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, కాంగ్రెస్ పార్టీ అధికారం ప్రతినిధి కోళ్ల వెంకటేష్, కౌన్సిలర్ ధనలక్ష్మి, విజయలక్ష్మి, పలువురు పాల్గొన్నారు.

## బాల్యంపై 'కో-హార్ట్' ఫోకస్.. కిశోర బాలబాలికల సమస్యలపై ప్రత్యేక చర్చ

**- కేటుదొడ్డి మండలంలోని 23 పంచాయతీల్లో క్షేత్రస్థాయి సర్వే**



**కేటుదొడ్డి, మే 02 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేటుదొడ్డి మండల కేంద్రంలో శనివారం కో-హార్ట్ (Co-Heart) ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిశోర బాలబాలికల (14-18 ఏళ్లు) సమస్యల గుర్తింపుపై ఫోకస్డ్ గ్రూప్ డిస్కషన్' (ఫ్+ఐ) నిర్వహించారు. గత నెల రోజులుగా మండలంలోని 23 గ్రామ పంచాయతీలు మరియు అనుబంధ గ్రామాల్లో నిర్వహించిన శాంపిల్ సర్వే వివరాల ఆధారంగా ఈ చర్చా కార్యక్రమం సాగింది. గ్రామాల్లో పర్యటించి సేకరించిన సమాచారాన్ని గూగుల్ ఫామ్స్‌లో నమోదు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలకు దూరమవుతున్న పిల్లలు, వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు మరియు సామాజిక ఇబ్బందులపై ఈ సర్వే దృష్టి సారించింది. ఈ చర్చా వేదికలో బాలబాలికలు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ సమస్యలను వివరించారు. పాఠశాలల్లో వసతుల కొరత, కెరీర్ గైడెన్స్ లేకపోవడం, ఆరోగ్య సమస్యలపై అవగాహన లోపం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను నిర్భయంగా వెల్లడించారు. కో-హార్ట్ ఫౌండేషన్ ఆపరేషన్ హెడ్ పి. ఉమాదేవి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం ద్వారానే పిల్లల భవిష్యత్తుకు మెరుగైన బాటలు వేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. పాల్గొన్న ప్రతినిధులు ఈ కార్యక్రమంలో లిజనింగ్ ఆఫీసర్ వెంకటేష్ సభ్యులు వీరన్న, సర్వే సభ్యులు రాఘవేంద్ర, బేబీ, మెహరున్నీసా బేగం, పరిమళ పాల్గొన్నారు.

## ముగ్గురు మృతి.. శోకసంద్రంలో ఊరు !

**- ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి**
**- పశుగ్రాసం తీసుకువస్తుండగా ఘటన**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2 (జనంసాక్షి) :** పశుగ్రాసం (గడ్డి) సేకరించే క్రమంలో ప్రమాదాలు, విద్యుదాఘాతాలు లేదా అడవి జంతువుల దాడుల వల్ల రైతులు, పశువులు మృత్యువాత పడుతున్న సంఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల తెలంగాణలోని గద్వాల, నారాయణపేట వంటి జిల్లాల్లో గడ్డి కోసం వెళ్లి రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ తీగలు తగిలి మనుషులు మరియు పశువులు ప్రాణాలు కోల్పోయారు. జోగులాంబ గద్వాల జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. పశుగ్రాసం కోసం వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు మృతి చెందారు. వడ్డేపల్లి మండలం కోయిల్ దిన్నే గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. డీసీఎం వాహనం రూపంలో వచ్చిన మృత్యువు ఆ నిరుపేద రైతు కుటుంబాన్ని రోడ్డున పడేసింది. వివరాల్లోకి వెళితే.. కోయిల్ దిన్నే గ్రామానికి చెందిన రైతులు వి.కృష్ణారెడ్డి, వి. తిక్కారెడ్డి, వి.చంద్రమోహన్ రెడ్డి ముగ్గురు అన్నదమ్ములు. తమ పశువులకు కోసం వనపర్తి జిల్లా పెబ్బేరు నుండి గడ్డిని ట్రాక్టర్లో తీసుకువస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటన ఏప్రిల్ 27న ఎర్రవల్లి చౌరస్తా సమీపంలోని 44వ జాతీయ రహదారిపై బెటాలియన్ పెట్రోల్ బంక్ వద్ద వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ ను డీసీఎం వాహనం వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ పై ఉన్న ముగ్గురు సొంత అన్నదమ్ములు కిందపడి తీవ్రంగా గాయపడిన కృష్ణారెడ్డి, తిక్కారెడ్డిని అదే రోజు కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ప్రాణాపాయ స్థితిలో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మూడవ సోదరుడు చంద్రమోహన్ రెడ్డి కూడా నేడు మృతి చెందాడు. ఒకే కుటుంబంలో ముగ్గురిని కోల్పోవడంతో ఆ కుటుంబాలు అనాథలయ్యాయి. ముగ్గురు అన్నదమ్ముల మృతి తో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పశుగ్రాసం కొరతను నివారించడానికి సైలేజ్ తయారీ వంటి శాస్త్రీయ పద్ధతులను పాటించడం మంచిదని,పశుగ్రాసం రవాణాలో వాహన భద్రత పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా సమగ్ర భద్రత కల్పించాలి : ఎస్పీ డి వి శ్రీనివాస రావు



**నార్సింగి మే 2 (జనంసాక్షి) :** మంగళవారం నార్సింగి పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేసి, నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్లు, కేడీలు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా సమగ్ర భద్రత కల్పించాలని పేర్కొన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకం కావాలని ఎస్పీ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని, తెలియని కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించాలని, మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, స్థానికుల సహకారంతో మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్పీ తెలిపారు.

## బివిఆర్ఐటిలో రతన్ టాటా బ్లాక్ నూతన భవనం ప్రారంభం



**నర్సాపూర్ మే 2 (జనంసాక్షి) :** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటిలో రతన్ టాటా బ్లాక్ నూతన భవనం టాటా బ్లాక్ విష్ణు స్కూల్ ఆఫ్ షైట్ మేనేజ్మెంట్‌ను ఘనంగా ప్రారంభించారు ముఖ్యఅతిథిగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టెక్నాలజీ సాఫ్ట్వేర్ సర్వీసెస్ విభాగ అధ్యక్షులు రాజన్న హాజరయ్యారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 2007 సంవత్సరంలో క్రీస్తుశేశులు డాక్టర్ రతన్ టాటా గారితో కలిసి పనిచేసిన అనుభవాలను రతన్ టాటా నైతిక విలువలను కష్టపడి పని చేసిన స్వభావం కలిగిన మహనీయుడని కొనిడారు. యువతలో ఇటువంటి విలువలను విద్యార్థుల్లో నాటాలని అలాగే మెరుగైన మౌలిక వసతులను ఈ లక్ష సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. డాక్టర్ కెవి విష్ణురాజు మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో మేనేజ్మెంట్ విద్యకు విశేష ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సమాజ అభివృద్ధికి మాత్రమే కాకుండా వ్యాపార రంగ పురోగతికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. టాటా సంస్థ వ్యాపార రంగంలో బలమైన నైతిక విలువలు వ్యవస్థను నిర్మించడంలో విశేష కృషి చేశాయని భవిష్యత్ తరాలు ఈ విలువలను కొనసాగించిన విద్యాసంస్థలు వాటిని అలవర్చలని సూచించారు. ఇంజనీరింగ్‌తో పాటు మేనేజ్మెంట్ హ్యూమనిటిస్ వంటి అన్ని విభాగాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం తమ లక్ష్యం అని తెలిపారు. అదే ఉద్దేశంతో మేనేజ్మెంట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆధ్యాదునిక సదుపాయాలతో రతన్ టాటా బ్లాక్ నిర్మించామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ సంస్థ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ ధూబే, నాగేశ్వర రావు, సతీష్, చంద్ర రవి కిరణ్ ,రాజు శివకృష్ణ, కళాశాల మేనేజర్ బాపిరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవాది సభ ఆంధ్రా వాళ్లదే!

**- ఆర్యవైశ్య మహాసభ అట్టర్ ఫ్లాప్**
**- తెలంగాణ నేతల బహిష్కరణ**
**- రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నేత మిడిదుడ్డి శ్యామ్ సుందర్**



**వెల్దండ మే 02 (జనంసాక్షి) :** తెలంగాణ ఆర్యవైశ్య మహాసభలో ఆంధ్రా పెత్తనమే కొనసాగుతోందని, తెలంగాణ వైశ్యనేతలు దూరంగా ఉండటమే ఇందుకు కారణమని రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నేత మిడిదుడ్డి శ్యాంసుందర్ ఆరోపించారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షుడిగా అమరవాది లక్ష్మీనారాయణ హైదరాబాద్‌లో శనివారం పదవీ స్వీకార ప్రమాణం చేయగా, జరిగిన సభ ఆశించిన స్థాయిలో సాగకపోగా, అట్టర్ ఫ్లాప్ అయిందని ఆయన అన్నారు. కేవలం ఆంధ్ర నాయకులకే పరిమితమైన ఈ సభకు తెలంగాణ నేతలెవరూ హాజరు కాలేదని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. ముఖ్యంగా వైశ్య పితామహుడు గంజి రాజమౌళి గుప్తా, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్త, వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ సుజాత, వంటి హేమాహేమీలతో పాటు వైశ్య కార్పొరేషన్ మాజీ చైర్మన్లు కోలేటి దామోదర్, ఉప్పల శ్రీనివాస్ గుప్త, బొల్లం సంపత్ వంటి వారు అమరవాది ప్రమాణ స్వీకారానికి హాజరు కాలేదన్నారు. ప్రోటోకాల్ ఉన్న నాయకులు సైతం ఈ 'అక్రమ ఎన్నిక'ను నిరసిస్తూ దూరంగా ఉండటం, అమరవాది వర్గం పట్ల ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.పదవుల కోసం, వ్యాపారాల కోసం కొందరు బానిసలుగా మారవచ్చు కానీ, ఆత్మాభిమానం ఉన్న ఆర్యవైశ్య జాతి అన్యాయాన్ని ఎప్పుడూ సహించదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ పేరుతో ఆంధ్రా నేతలతో సభ నిర్వహించి అమరవాది వర్గం ఏకాకిగా మిగిలిపోయిందని, భవిష్యత్తులో తమ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన

**- రాజోలి ఏఎస్ఐ ప్రేమ్ కుమార్**



**రాజోలి, మే 2 (జనంసాక్షి) :** మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని రాజోలి ఏఎస్ఐ ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ మత్తులో నేడు యువత అనేక నేరాలు చేస్తున్నారని, మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి తెలియజేశారు. పోక్సో చట్టం రహదారి నియమ నిబంధనల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. సమాజంలో నేరాలను అదుపు చేయడానికి పోలీస్ శాఖ శ్రమిస్తోందని, ఇందుకు ప్రజలు తమవంతు సహకారం అందించాలన్నారు. పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, జానకి, ఆంజనేయులు, లక్ష్మన్న పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు

**- ఎస్సై శ్రీనివాస్ యాదవ్**

**మిడ్జిల్, మే 2 (జనంసాక్షి) :** ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ యాదవ్ అన్నారు శనివారం ఉదయం పోలీస్ సిబ్బంది విధుల్లో పెట్రోలింగ్ చేయుచుండగా బోయనపల్లి గ్రామం శివరులో వారికి ఎదురుగా ఒక టిప్పర్ BN No. TS 06 UC 0299 వాహనం అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ వస్తుండగా ఆపి ఇసుక రవాణా చేయుటకు అనుమతి పత్రాలు ఉన్నాయా అని అడుగగా డ్రైవర్ ఎలాంటి అనుమతి పత్రాలు లేవని చెప్పినాడు. అట్టి టిప్పర్ వాహనాన్ని మిడ్జిల్ P.Sకు తరలించి. కేసు నమోదు చెసినారు. టిప్పర్ వాహనం డ్రైవర్ వివరాలు తెలుసుకోగా అతని పేరు జక్క రాఘువేందర్ S/o శంకరయ్య, వయస్సు: 40 సం॥లు, వృత్తి: డ్రైవర్, నివాసం: కొత్తపల్లి గ్రామం. నివాసి అని తెలిసింది.

## చికాగో అమరుల స్ఫూర్తితో పని గంటలు తగ్గింపుకు పోరాడాలి : రమేష్



**వనపర్తి రూరల్, మే 02, (జనంసాక్షి) :** చికాగో అమరుల స్ఫూర్తితో పని గంటలు తగ్గింపుకు, నాలుగు లేబర్ కోడుల రద్దుకు పోరాడాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. గోపాల్పేట మండల కేంద్రం బస్టాండ్‌లో శనివారం 141వ సిపిఐ మండల శాఖ నిర్వహించిన మేడే వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో కార్మికులను 18 నుంచి 20 గంటలు పని చేయించేవారన్నారు. 8 గంటలకు తగ్గించాలని కనీస వేతనం ఇవ్వాలన్న డిమాండ్తో చికాగోలో కార్మికులు ఉద్యమించారన్నారు. అమెరికా పాలకులు జరిపిన కాల్పుల్లో పలువురు కార్మికులు అమరులయ్యారని వారి పోరాట ఫలితంగా 8 గంటల పని దినం అమలులోకి వచ్చిందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటలను 12 గంటలకు పెంచి, నాటి అమరుల పోరాటాన్ని త్యాగాన్ని పరిహాసం చేసిందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించి చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు. ఫలితంగా కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కును కూడా కోల్పోయారన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మికద్రోహి అని కార్మికలోకం దీనికి వ్యతిరేకంగా లేబర్ కోడ్లు రద్దయ్యే దాకా పోరాటం సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జె చంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి మంగలి శాంతన్న, పొలికెపాడు గ్రామ శాఖ కార్యదర్శి బుచ్చన్న, నేతలు కురుమూర్తి, అన్నస్వామి, నాగన్న, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎల్ఆర్ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం

**- క్రీడా స్ఫూర్తిని చాటాలని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి పిలుపు**



**జడ్చర్ల, మే 2 (జనంసాక్షి):** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఆటల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో కీ.శే. చర్లకొల శ్వేతా రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సీఎల్ఆర్ ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ 2026ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిలో నూతనోత్సాహం నింపారు. స్వయంగా క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచిన ఆయన, యువత క్రీడారంగంలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణకు మార్గాలని, నియోజకవర్గ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ పోటీలకు విశేష స్పందన లభించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు, నిర్వాహకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా కీర్తన విఠల్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**తూప్రాన్ మే 2 (జనంసాక్షి):** మెదక్ జిల్లా తూప్రాన్ నూతన మార్కెట్ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం రోజు చైర్‌పర్సన్‌గా పంజాల కీర్తన విఠల్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. వైస్ చైర్మన్‌గా మామిండ్ల కృష్ణ ముదిరాజ్ పాటు 11 మంది డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. డైరక్టర్ లు గా సింగి మైపాల్ రెడ్డి ,జక్కిడి ప్రభాకర్ రెడ్డి, నావబోత్ శ్రీనివాస్ , మాదం శెట్టి వెంకటేష్ గుప్తా. సంద వెంకటేష్ యాదవ్ ,గొల్లపల్లి సురేందర్ రెడ్డి, మహ్మద్ హామీద్, ఊట్ల సత్యనారాయణ ముదిరాజ్, దొడ్ల వెంకటేష్, దాసరి నాగరాణి లక్ష్మణ్‌లు కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు రైతు వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేసి 9 ఏళ్లకు నూతన పాలక వర్గం ఏర్పాటు కావడం రైతులు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి తూప్రాన్ మండలానికి కొత్త మార్కెట్ కమిటీ ఏర్పాటుతో రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాల్లో మరింత సౌలభ్యం కలుగుతుంది. మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు 11 మంది డైరెక్టర్లను నియమించారు. త్వరలోనే మంత్రి పార్టీ ఇంచార్జ్ లతో భారీగా రైతులతో సభ ఏర్పాట్లు చేస్తాం అని పాలకవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గంగుమల ఎలక్షన్ రెడ్డి మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పంజాల సుధాకర్ రెడ్డి సర్పంచ్‌లు కాంగ్రెస్ నాయకులు హాజరై చైర్మన్ పాలక వర్గాన్ని సన్మానించారు.

## ఇష్టపడి ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలి

**- సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజినీ)**

**- పదిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను సత్కరించిన సర్పంచ్**



**కొల్చారం, మే 02,(జనంసాక్షి):** పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులను సర్పంచ్ వెంకట్ గౌడ్ (గజిని) శనివారం సన్మానించారు. కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. 600 మార్కులకు గాను 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) సత్కరించారు. గ్రామానికి చెందిన చింతల మధు శ్రీ తండ్రి బాగయ్య 549, కి 5000/ రూ చింతల శివకోటి అందించారు. పీతిరి నర్సింలు తండ్రి శ్రీనివాస్ 536, సదాల చరణ్ తేజ్ తండ్రి శ్రీనివాస్ 533, చలం వర్షిత్ తండ్రి శ్రీహరి 531, రెడ్డి కర్ణాకర్ తండ్రి నర్సింలు 525, కన్నెబోయిన భవాని తండ్రి సిద్ధిరాములు 523, కన్నెబోయిన (బుడ్డెన్నోళ్ల) భరత్ తండ్రి బిక్షపతి 518, సమ్రిన్ ఫాతిమా తండ్రి మెరాజ్ పాషా 518. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలం నర్సింలు, వార్డ్ సభ్యులు సదాల నర్సింలు, వార్డ్ సభ్యులు మానేపల్లి సావిత్రి,కదూరి సుశీల, విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి

**- విద్యార్థినీ సన్మానించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**ఉర్కొండ మే 02, (జనంసాక్షి);** విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థి 573 మార్కులతో శ్రీ హర్షిత ఉర్కొండ మండల టాపర్ గా నిలిచింది. విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విద్యార్థిని ఘనంగా సన్మానించారు. జీవితంలో మరిన్ని ఉన్నతమైన విజయాలు సాధించలని సూచించారు. పాఠశాల బోధనా సిబ్బందిని మరియు యాజమాన్యం వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్‌రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరుమాండ్ల మరియు విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన సింగిరెడ్డి వాసంతి



**వనపర్తి రూరల్, మే 02, (జనంసాక్షి) :** వనపర్తి మండలం కడకుంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు యాదగిరి గౌడ్ కుమార్తె అఖిల వివాహ ప్రధానం కార్యక్రమానికి సింగిరెడ్డి వాసంతి హాజరై నూతన వధువును అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరులు సుఖశాంతులతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, చిట్యాల రాము, సర్పంచ్ తిరుపతయ్య, మండల్ సోషల్ మీడియా అధ్యక్షులు మనీష్, గ్రామ అధ్యక్షుడు వెంకటేష్, గుజ్జుల కవిత విష్ణు, అమృత్ రావ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీల్ కంపెనీ మేడే వేడుకలో పాల్గొన్న చిట్కుల్ మహిపాల్ రెడ్డి



**మనోహరాబాద్ మే2(జనంసాక్షి) :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని దండుపల్లిలోని ఐటియల్ కంపెనీ మేడే కార్యక్రమంలో పాల్గొన్న ఐయన్‌టియుసి యూనియన్ ప్రెసిడెంట్ చిట్కుల్ మైపాల్ రెడ్డి కార్మికులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు శ్రమించే కార్మికులు హక్కుల సదుపాయాల నిరంతరం ఐక్యమత్యంగా ఉండి కలిసి సమస్యలను పరిష్కరిద్దామన్నారు. మే1 ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు ప్రత్యేక వేదికగా మారింది అనేక దేశాల్లో పోరాటాలు నిరసనలు సమ్మెలు ప్రదర్శనలు చేపట్టడం జరిగింది 1923 నుండి ఇండియాలో మేడేను జరుపుకుంటున్నారు అని తెలిపారు కార్మికులు వర్గ ఐక్యతను వారి హక్కుల కోసం జరిగిన పోరాటాలను స్మరించుకోవడం చాలా దేశాల్లో మేడే సెలవుదినంగా ప్రకటిస్తారు ర్యాలీలు ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఐన్ టి యూసి సెక్రటరీ బండారి వెంకటేష్ బండారి సోములు రవి గౌడ్ ఆంజనేయులు శ్రీనివాస్ డి.కృష్ణ ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి అండగా నిలిచిన ఉప సర్పంచ్



చేర్యాల మే 02 (జనంసాక్షి) : చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో గర్భవతులకు, పిల్లలకు పోష్టికాహారం అందే ప్రెషర్ కుక్కర్ పని చేయడం లేదని స్థానిక ఉపసర్పంచ్ బంగారిగళ్ల కిరణ్‌కి అంగన్వాడి టీచర్లు తెలపగా వెంటనే స్పందించిన ఉపసర్పంచ్ వారికి కొత్త ప్రెషర్ కుక్కర్ ను సర్పంచ్ ఎలికట్టె శైలజ శివశంకర్ సమక్షంలో అందించాడు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శోభ, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణి స్త్రీలు పాల్గొన్నారు.

## పాతూరు పల్లె దవాఖానకు సుస్తి

- డాక్టర్ రానే రాడు
- పెద్ద మనిషి ఆవేదన



మెదక్, మే 2 (జనంసాక్షి): ఒక్క వైపు మండే ఎండలు ఇంట్లో నుండి కాలు బయట పెట్టాలి అంటే ఎండకు భయం... లోపల జ్వరం వుందని ఆసుపత్రికి వస్తే డాక్టర్ లేదు... దేవుడా అక్కడే కూర్చున్న పెద్దాయన ఈ విషయం మెదక్ మండలం పాతూర్ గ్రామంలోని పల్లె దవాఖన ముందు కూర్చున్నాడు. మెదక్ మండలం లోని మేజర్ గ్రామ పంచాయతి పాతూర్ గ్రామంలోని పల్లె దవాఖన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ దవాఖానాకు చుట్టుపక్కల తండాల నుండి వివిధ గ్రామాల నుండి వైద్య కోసం వస్తుంటారు. ప్రస్తుతం జాతీయ ఉపాధి పథకం పనులు జరుగుతున్న సందర్భంగా అక్కడ కూలీలకు మెడిసిన్ కిట్లు ఇవ్వలేదని తెలిపారు. వేరే గ్రామాలలో ఉపాధి పనుల వద్ద మెడిసిన్ కిట్లతో ఆరోగ్య సిబ్బంది ఉంటున్నారని గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా ఈ హాస్పటల్ సిబ్బంది రెగ్యులర్ గా రావడంలేదని మందు గోలీల కోసం వస్తే డాక్టర్ ఉండడం లేదని తెలియజేశారు. ఎర్రటి ఎండలో ఇంటి నుంచి నడుచుకుంటూ వస్తే ఇక్కడికి వచ్చేవరకు దావకాన దవాఖానా తెరిచి ఉండకపోవడంతో ఇక్కడనే కూర్చొని వస్తుందని వాపోయారు. ప్రతిరోజు వచ్చే డాక్టర్ ను కావాలని వారు కోరుతున్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి

- వంగ రాజేశ్వర్ రెడ్డి



సిద్దిపేట, మే 2 (జనంసాక్షి) : ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజం లో ఐక్యతను పెంపొందిస్తాయని వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం రోజు సిద్దిపేట పట్టణంలో జరుగుతున్న పూర్ణాహుతి యాగంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ పవిత్ర కార్యక్రమంలో హనుమాన్ మాల ధరించిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, ఆంజనేయ స్వామివారి నామస్మరణతో ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. భక్తుల ఉత్సాహం, నమ్మకం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ మహా పూర్ణాహుతి యజ్ఞంలో పాల్గొనడం నా అదృష్టం అలాగే సిద్దిపేట నియోజవర్గ ప్రజలపై ఎల్లవేళలా స్వామివారి దీవెనలు కృపాకటాక్షాలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు"హనుమాన్ చాలీసా పారాయణం మనసుకు శాంతిని, జీవితానికి శక్తిని అందిస్తుంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించి, సన్మార్గంలో నడిపిస్తాయి" అని అన్నారు.అలాగే పూర్ణాహుతి యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్దలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.భక్తి -- సేవ -- సమాజ అభివృద్ధి అనే మూడు మార్గాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం భక్తి మయంగా సాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, వి ఆర్ ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ యాప్ ద్వారా ఆర్థికంగా మోసపోయిన వ్యక్తి : కేసు నమోదు చేసిన స్థానిక ఎస్సై

- సైబర్ నేరగాల మోసాల పట్ల ప్రజలకు అవగాహన ఉండాలి

వీపనగండ్ల, మే 3 (జనంసాక్షి) : వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన తొండమాసులు తండ్రి శాంతయ్య గ్రామంలో వృత్తిరీత్యా వ్యాపారం చేసుకుంటూ ఉండేవాడు. కొన్ని నెలల క్రితం ఫోన్ పే యాప్ ద్వారా 1,61, 175/- రూపాయలు రుణం తీసుకున్నారు. తీసుకున్న రుణానికి బాధితుడు ప్రతిరోజు 440/- రూపాయలు చెల్లిస్తూ ఇప్పటివరకు 1,14, 613/- రూపాయలు చెల్లించినట్లు బాధితుడు చెప్పారు. గత నెల 15వ తేదీన గుర్తు తెలియని వ్యక్తి (సిద్దిపేటకు చెందిన సుబ్బారెడ్డి అని చరవాణి ద్వారా పరిచయం) ఫోన్ పే ద్వారా మీరు తీసుకున్న రుణంలో 46,562/- రూపాయలు ఇంకా బాకీ ఉందని, రుణం మొత్తం ఒకేసారి చెల్లిస్తే పదివేల రూపాయలు తగ్గిస్తామని తెలిపినట్లు బాధితుడు చెప్పారు. చరవాణిలో వ్యక్తి చెప్పినట్లు 40,089/- సదరు వ్యక్తికి ఫోన్ పే (99895 48131) సంఖ్యకు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొద్దిసేపటి తర్వాత సదరు వ్యక్తి చరవాణి ద్వారా మాట్లాడుతూ నీకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నానని చెప్పగా, రెండు లక్షల రూపాయలు మాత్రం అవసరం మేరకు రుణం తీసుకుంటానని చెప్పినట్లు బాధితుడు తెలిపారు. బాధితునికి సదరు వ్యక్తి స్కానర్ పంపించి ఈ స్కానర్ స్కాన్ చేస్తే ప్రాసెసింగ్ ఫీజు చార్జీల తర్వాత మిగిలిన మొత్తం డబ్బులు మీ అకౌంట్‌లో జమ అవుతుందని చెప్పడంతో బాధితుడు స్కాన్ చేస్తే మొదటిసారి 9,999/- రెండవ సారి స్కాన్ చేస్తే 9,999/- మూడోసారి స్కాన్ చేస్తే 4999/- రూపాయలు బాధితుని అకౌంట్ నుంచి సదరు వ్యక్తి అకౌంట్లో జమ అయినట్లు బాధితుడు తెలిపారు. రుణం మంజూరు కాకపోగా తన అకౌంట్ నుండి డబ్బులు మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు వీపనగండ్ల మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు స్థానిక ఎస్సై జె.నరేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై జై నరేష్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండమని పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు ప్రజలను హెచ్చరిస్తున్నట్లు, సైబర్ నేరగాళ్లు ఎలా మోసం చేస్తారో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.




## తిమ్మాయిపల్లిలో శతాధిక వృద్ధురాలు చల్లారం మధురమ్మ మృతి



నంగునూర్,మే 2 (జనంసాక్షి) : నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో శతాధిక వృద్ధురాలు చల్లారం మధురమ్మ వయస్సు 103 సంవత్సరాలు శనివారం రోజు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మధురమ్మకు ఇద్దరు కొడుకులు ఒక కూతురు, మనుమలు, మునుమాండ్లతో పెద్ద కుటుంబం ఉంది. మండలంలోనే శతాధిక వృద్ధురాలుగా ఎక్కువ సంవత్సరాలు బతికిన వృద్ధురాలుగా నిలిచింది. మధురమ్మ చిన్నతనంలోనే భర్త కోల్పోవడంతో ధైర్యంతో జీవితంలో ముందుకు సాగుతూ అనేక కష్టనష్టాలకు ఓర్చి ఆమె ఇద్దరి కుమారులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్ది మధురవ్వ మృతపట్ల గ్రామస్తులు తీవ్ర సంతాపం తెలియజేస్తూ గ్రామంలో పెద్ద దిక్కును కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు.

## వృధాగా మిషన్ భగీరథ నీరు



మొగుడంపల్లి,మే 2(జనంసాక్షి):అసలె ఎండాకాలం రోజు రోజుకు ఎండల తీవ్రతరం అవుతుండంతో దుప్ప తీసుర్రుకునేందుకు ప్రజలు నానా అవస్థలకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.జహీరాబాద్ మండలం లోని సత్వార్ గ్రామ పరిధిలోని ఎన్హెచ్ 65 నేషనల్ హైవే పక్కన వున్న మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ అవడం తో నీరు బయటకు చిమ్ముతు వృధాగా పోతుంది. నీరు పైకి ఎగజిమ్ముతు నీరు నేలపాలవుతుంది. మొన్నటి వరకు మిషన్ భగీరథ కార్మికులకు ప్రభుత్వం నెలనెల వేతనాలు చెల్లించకపోవడంతో నిరసన తెలిపి విధులకు రాకుండా స్ట్రైక్ చేయడంతో ప్రజల్లో వింధ్యుడు నీళ్ల కోసం గ్రామాల సమీపంలోని వ్యవసాయ బోరుబావుల వద్దకు వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నారు ఇప్పుడు మిషన్ భగీరథ పైప్లైన్ వాల్వ్ లీకేజీ తో వృధాగా నీరు పోతుంది. మిషన్ భగీరథ పథకం పై అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజల నుంచి విమర్శలు వెలువెత్తుతున్నాయి వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పైప్ లైన్ కు ఏర్పడిన లీకేజీ బాగు చేయించాలని కోరుతున్నారు.

## మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి వంగడాలను సాగు చేయాలి



తూప్రాన్ మే 2 (జనంసాక్షి): మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి వంగడాలను సాగు చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ బేబీ ఆకుల తెలిపారు. మండలంలోని వట్టూర్ గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డాక్టర్ బేబీ ఆకుల మరియు సైదా నాయక్ ఈ క్రింది అంశాల పైన రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడకం సాగు ఖర్చు తగ్గించుకోవడం. అవసరం మేరకు రసాయాలను వినియోగించడం. పంట మార్పిడి పాటించడం. వంటి వాటిని పాటించాలని కోరారు. మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయడం. సేంద్రియ వ్యవసాయం గురించి. వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు, ఏ ఈ ఓ సంతోష్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతపై భరోసా అవగాహన




మెదక్ మున్సిపాలిటీ, మే 2 (జనంసాక్షి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెదక్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా పట్టణంలోని పలు రద్దీ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించడం, అత్యవసర సేవల వివరాలను ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. మెదక్ బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి వంటి జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో ప్రజలను నేరుగా కలిసి మహిళలు, పిల్లలపై జరిగే లింగ ఆధారిత హింసపై అవగాహన కల్పించారు. ఇటువంటి ఘటనలు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. బాధితులు భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పోక్సో చట్టం కింద చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడులు, అనుచిత ప్రవర్తన వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. పిల్లల రక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

బాల్య వివాహ నిషేధ చట్టంపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు బాలల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, ఇది చట్టపరంగా శిక్షార్హమైన నేరమని వివరించారు. సమాజం మొత్తం కలిసి బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు, పిల్లలు 100, 112, 1098, 181 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించి తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమాల్లో భరోసా సెంటర్ కోఆర్డినేటర్ సౌమ్య, సపోర్ట్ పర్సన్ సంగీత, అకౌంటెంట్ లావణ్య పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఉండాలి

- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలి
- కొనుగోలు కేంద్రాల్లో జాప్యం లేకుండా సేవలు అందించాలి
- రైతులతో ముచ్చటించిన అదనపు కలెక్టర్
- సమస్యలపై వెంటనే స్పందన
- ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ





**కౌడిపల్లి మే 2, (జనంసాక్షి) :** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధ్యానం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా అధ్నపు కలెక్టర్ నగేష్ అన్నారు. శనివారం, మెదక్ జిల్లా కౌడిపల్లి మండల్‌లోని రాయలపూర్ గ్రామంలో గల పాక్స్ సెంటర్ ని అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించి సెంటర్లో గల రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం మరియు రైతులతో మాట్లాడారు. కేంద్రాల్లో టోకెన్ల జారీ, తూకం, తేమ పరీక్షలు సరైన విధంగా వేగంగా జరుగుతున్నాయా అనే విషయాలను పరిశీలించారు. ధాన్యం బస్తాల లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగంగా పూర్తయ్యేలా తగిన హమాలీలు, వాహనాల ద్వారా సకాలంలో సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం కాకుండా చూడాలని, రైతులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రైతు, ధ్యానం కొనుగోళ్ల వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి, చెల్లింపులు 48 గంటలలోగా జరిగేలా చూడాలన్నారు. అదే విధంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రాల్లో మౌలిక వసతులను సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, రైతులు, కేంద్ర నిర్వాహకులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొంగోడు మత్స్యశాఖ సహకార సంఘం గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కొల్చారం, మే 2, (జనంసాక్షి):** కొల్చారం మండల పరిధిలోని కొంగోడు గ్రామంలో మత్స్యశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ మత్స్యశాఖ చైర్మన్‌గా గంపల పరశురాం ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా పైసా భూమయ్య, కార్యదర్శిగా కొత్త గోపాల్ బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా ఎడ్ల రమేష్, కొన్నాళ్ల సత్యనారాయణ, వంజరి యాదగిరి, బడంపేట ఏసు, పైస దుర్గయ్య, మంజరి మల్లేష్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖకు చెందిన గంపల లక్ష్మయ్య, సిద్ధిరాములు, ఉప సర్పంచ్ ఎడ్ల మల్లేశం, బడంపేట సిద్ధిరాములు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# చిన్న గణపూర్ గ్రామంలో రైతులు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**కొల్చారం, మే 2,(జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వావిద్యాలం నిర్వహిస్తున్న రైతులు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమని కూల్చారం మండలం చిన్న గణపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. వ్యవసాయ విశ్వావిద్యాలయానికి చెందిన రాజేంద్రనగర్ హైదరాబాద్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్. కె.సురేష్ వివిధ పంటలో తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్యం పద్ధతుల గురించి వివరించారు. వరిలో సమగ్ర పోషణ యాజమాన్యం, నీటి యాజమాన్యం గురించి వివరిస్తూ వ్యవసాయ విశ్వా విద్యాలం మట్టి పరీక్ష చేస్కోవడం వలన కలిగే లాభాలు వివిధ పంటలలో చీడపిడాల గురించి వివరిస్తూ పంట మార్పిడి పద్ధతిని విద్దిగా పాటించాలని సూచించారు. అలాగే డాక్టర్ ఎం.హారిక అసిస్టెంట్ ప్రొఫెసర్ వ్యవసాయ కళాశాల రాజేంద్ర నగర్ రైతులకు వరికి ప్రత్యామ్నాయ పంటలైన టమాటా మిరప పుచ్చకాయ , ఫామ్ ఆయిల్, వేసవిలో ఆకుకూరలను సాగు చేయడం వలన తక్కువ సమయంలో అధిక దిగుబడి మరియు అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు జీవనియంత్రనా పద్ధతులను కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వరి కోయలు కాల్చడం వలన జరిగే నష్టం గురించి వివరించారు. అలాగే రైతులు అందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని అవగాహన కల్పించారు. రైతులు మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సహకారంతో కోతుల సమస్య సాధ్యమైన పరిష్కారాలు చూపాలని అలాగే వరి పంట కాకుండా వేరే ప్రత్యేకమైన పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ వంటివి కల్పించి స్థానికంగా మార్కెటింగ్ వసతులు కల్పించినట్లయితే రైతుకు సహకారంగా ఉంటుందని తద్వారా ప్రత్యామ్నాయ పంటల సాగుకు సానుకూల దృక్పథం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గ్రామ పెద్దలు సైంటిస్టులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి గుంతలో మునిగి ప్రమాదవశాత్తు మృతి

- కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్



**కొల్చారం, మే 2, (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మస్తీ నాగరాజు (14) శనివారం ఉదయం తన స్నేహితులైన నిరుడి ప్రశాంత్ మరియు సార చైతన్య లతో కలిసి పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులోని మన్నే కిష్టయ్య వ్యవసాయ భూమిలో అగ్రికల్చరల్ పామ్ పాండ్ నీటి గుంతలో స్నానం చేస్తుండగా మస్తీ నాగరాజ్ ప్రమాదవశక్తుగా నీటి గుంతలో మునిగిపోయి మరణించినాడు. మృతుడి తల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ తెలిపారు.

# ట్రాక్టర్ .. ద్విచక్ర వాహనం ఢీ ..



**పాపన్నపేట, మే 2 (జనంసాక్షి) :** వాహన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా అన్నారం గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. అబ్లాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి బాలరాజు (30) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం పని నిమిత్తం ఉదయం తన ద్విచక్ర వాహనంపై మెదక్ వెళ్లి రాత్రి సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా అన్నారం గ్రామ శివారులో వస్తున్న క్రమంలో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహన చోదకుడు బాలరాజు కిందపడగా తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య శైలజ ఫిర్యాదు మేరకు శనివారం ఎస్ఐ కేసు నమోదు చేశారు.

# దిగ్విజయంగా సాగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

- ఎగ్జిబిషన్ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 2 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం జిల్లాలో దిగ్విజయంగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతి రాజు, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు మెదక్ దొంతి నరేష్ గౌడ్, రామాయంపేట నబితా, జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా వివిధ శాఖల ద్వారా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి నుండి గ్రామీణ ప్రాంతం వరకు ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించామని అన్నారు. చేపట్టిన కార్యక్రమాలను అన్ని శాఖలలో అమలు చేశామన్నారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో గ్రామసభలు నిర్వహించి శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసి అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా హెల్త్ కార్యక్రమాలు నిర్వహించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ రమణా శాఖ ద్వారా అరైవ్ ... అలైవ్ కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రతపై కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. క్రైమ్ కంటే రహదారి ప్రమాదంలో చాలామంది మరణిస్తున్నారని ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో జరగనున్న రైతు వారం, సంక్షేమ వారోత్సవాలు, చైల్డ్ సేఫ్టీ, నో డ్రగ్స్, వ్యవసాయం, యువజన సర్వీసులు, విద్య, మహిళలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఉన్నాయని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు.అంతకుముందు వ్యవసాయ, ఉద్యానవన, ఇందిరమ్మ ఇండ్లు, వైద్య, మెప్మా, విద్యుత్ ఇందిరా మహిళా శక్తి, కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్, న్యూ రేషన్ కార్డ్స్, పోలీస్ ప్రమాదాల నివారణపై, వివిధ శాఖల జిల్లా అధికారులు సమగ్ర కార్యచరణ ను వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్లు , ఎంపీడీవోలు వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపూర్ గ్రామంలో బీరప్ప ఉత్సవాలు ప్రారంభం

**కోహెడ మే 02(జనంసాక్షి):** మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బీరప్ప ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజులో భాగంగా లింగాలు తీయుట కార్యక్రమంతో ఘనంగా ప్రారంభించారు. దాదాపు పది రోజులపాటు జరగనున్న ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు ఉత్సాహంగా పాలుపంచుకొని పండుగను వైభవంగా నిర్వహిస్తారు. 4తేదీన బీరప్ప కామరాతి దేవి కళ్యాణోత్సవం జరగనుందని, ఈ కళ్యాణ మహోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి హరీష్‌రావుతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు కుల సంఘం పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల సంఘం బాద్యులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

